

TGTEL/25/A0784

నేటి ప్రభాత
# సూర్య
తెలుగు దిన పత్రిక
www.prabhatasurya.com

**విలేకరులు కావలెను**

నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలలో విలేకరులు కావలెను. వార్తా సేకరణపై ఆసక్తి ఉన్న వారికి అవకాశంతెలుగు భాషపై పట్టు ఉన్నవారికి ప్రాధాన్యత

సంప్రదించండి: 7731920421

# సీజ్ చేసిన క్లినిక్.. గంటల్లోనే రీఓపెన్?

అధికారులు వెళ్లగానే మళ్లీ వైద్యం.. అజయ్ క్లినిక్‌పై అనుమానాల మేఘం.ఎంబీబీఎస్ వైద్యుడి పేరుతో రిజిస్ట్రేషన్..

వైద్యం చేసేది అర్హతలేని వ్యక్తేనా? సీజ్ ఉత్తర్వులకు విలువ లేదా? ప్రజల ప్రాణాలతో చెలగాటమా?




హయత్‌నగర్, (నేటి దిక్సూచి ):
హయత్‌నగర్‌లోని అజయ్ క్లినిక్ వ్యవహారం వైద్య శాఖ అధికారుల చర్యలపై పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. క్లినిక్‌లో నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో శనివారం డెమో మంజుల క్లినిక్‌ను సీజ్ చేసినట్లు సమాచారం. అయితే సీజ్ చేసిన కొద్ది గంటల్లోనే క్లినిక్ తాళాలు తెరుచుకుని తిరిగి వైద్య సేవలు కొనసాగించారన్న ఆరోపణలు వెలువడ్డాయి.

ఈ విషయంపై లి'నేటి ప్రభాత సూర్య'లిలో కథనం ప్రచురితమైన నేపథ్యంలో జిల్లా వైద్యాధికారి డా. స్వర్ణకుమారి ఆదివారం క్లినిక్‌ను మరోసారి సీజ్ చేసినట్లు సమాచారం. అయితే అధికారులు అక్కడి నుంచి వెళ్లిన అనంతరం మళ్లీ క్లినిక్ తెరిచి కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.ఒకసారి కాదు.. రెండుసార్లు సీజ్ చేసినా అదే పరిస్థితి ఉంటే, అసలు సీజ్ చర్య అమలవుతోందా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. అధికారుల సమక్షంలో సీజ్ చేసి వెళ్లిన వెంటనే తిరిగి క్లినిక్ తెరుచుకుంటే.. సీజ్ చేసిన తాళాలు ఎవరు తెరిచారు? ఎవరి అనుమతితో తెరిచారు? అధికారులకు ఈ విషయం తెలుసా? తెలిసి ఉంటే ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలకు సమాధానం కావాల్సి ఉంది.

మరోవైపు క్లినిక్ ఎంబీబీఎస్ వైద్యుడి పేరుతో నమోదు అయి ఉండగా, అక్కడ వాస్తవంగా వైద్య సేవలు అందిస్తున్న వ్యక్తికి అవసరమైన వైద్య అర్హతలు ఉన్నాయా? అనే అంశంపైనా సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. రిజిస్ట్రేషన్ ఒకరి పేరుతో ఉండి, వైద్యం మరొకరు చేస్తే దాని వెనుక ఉన్న వ్యవహారాన్ని అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

**సీజ్.. మళ్లీ ఓపెన్.. అసలు కథేంటి?**

క్లినిక్‌ను సీజ్ చేసిన అధికారులే తిరిగి తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ సీజ్ చేసిన వెంటనే మళ్లీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు నిజమైతే.. ఇది సాధారణ విషయం కాదని స్థానికులు అంటున్నారు. సీజ్ చర్యలను ధిక్కరించి క్లినిక్ నిర్వహిస్తున్న వారిపై శాఖాపరంగా, చట్టపరంగా ఏ చర్యలు తీసుకున్నారో జిల్లా వైద్య శాఖ స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అజయ్ క్లినిక్‌లో వాస్తవంగా ఎవరు వైద్యం చేస్తున్నారు? రిజిస్ట్రేషన్ ఎవరి పేరుతో ఉంది? సీజ్ చేసిన తర్వాత ఎవరి అనుమతితో తిరిగి తెరిచారు? క్లినిక్‌పై ఇప్పటివరకు తీసుకున్న చర్యలేమిటి? అనే అంశాలపై



జిల్లా వైద్య శాఖ సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

# అజయ్ క్లినిక్‌కు తాళం!

## అర్హత లేని వ్యక్తితో వైద్యం..వైద్య శాఖ తనిఖీల్లో వెలుగులోకి

హయత్‌నగర్, సెప్టెంబర్ 21 (నేటి దిక్సూచి ):
హయత్‌నగర్‌లోని అజయ్ క్లినిక్ వ్యవహారంపై నేటి దిక్సూచి దినపత్రికలో లో వెలువడిన కథనంతో వైద్య ఆరోగ్య శాఖ స్పందించింది. క్లినిక్‌పై అధికారులు తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించడంతో సీజ్ చేశారు. దీంతో అర్హతలు లేకుండా వైద్యం చేస్తున్నారనే ఆరోపణలపై వైద్య శాఖ చర్యలు చేపట్టినట్లయింది. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణకుమారి ఆదేశాల మేరకు డెమో గంగాసాని మంజుల, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా. సత్యరత్న, మెడికల్ ఆఫీసర్ డా. ప్రియాంక, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది క్లినిక్‌ను తనిఖీ చేశారు. అజయ్ క్లినిక్ డా. సరిత పేరుతో నమోదై ఉండగా, దాని రిజిస్ట్రేషన్ గడువు ముగిసినట్లు అధికారులు తెలిపారు. రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ కోసం డా. సరిత దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు.అయితే డా. సరిత అందుబాటులో లేని



సమయంలో అర్హత లేని వ్యక్తి వైద్య సేవలు అందిస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో క్లినిక్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందించే క్లినిక్‌లపై తనిఖీలు కొనసాగుతాయని డీఎంహెచ్‌ఓ డా. స్వర్ణకుమారి స్పష్టం చేశారు. అర్హతలు లేకుండా వైద్య సేవలు అందిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు